# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం 11 జూన్ 2025

3

www.viswamvoice.com


## చమురు సంస్థలు, అభివృద్ధి పనులకు
# నిధులు పెండింగ్ లేకుండా అందించాలి

**అమలాపురం , జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో చము రు సహజవాయువుల నిక్షేపాలను వెలికి తీసి తరలిస్తున్న చమురు సంస్థలు కార్పొరేట్ సామాజిక బాధ్యత క్రింద కేటాయించే నిధులను వివిధ అభివృద్ధి పనుల కు పెండింగ్ లేకుండా అందిం చాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ చమురు సంస్థల ప్రతినిధులను ఆదేశిం చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ప్రజాప్రతిని ధులు చము రు సంస్థల సంచారకు లతో సమావేశం నిర్వహించి గత ఏడాది ప్రస్తుత సంవత్సరానికి సిఎస్ఆర్ కింద కేటాయించిన నిధులు వినియోగంపై సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఓఎన్జిసి గెయిల్ సంస్థలు సి ఎస్ ఆర్ కింద కేటాయించే నిధులతో జిల్లాలో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు రూపొందించి పంపడం జరుగుతుందని ఆ మేరకు ఎప్పటికప్పుడు నిధులు కేటాయిస్తూ జిల్లా అభివృద్ధిలో సామాజిక కార్పొరేట్ బాధ్యత కింద కీలక భూమిక పోషించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజాప్రతినిధులు ప్రాధాన్యత క్రమంలోనే అభివృద్ధి పను లను ప్రతిపాదిస్తున్నారని ఆ దిశగా చమురు సంస్థలు సిపిఓ సమన్వయంతో ముందుకు సాగాలని



సూచించారు. నిర్దేశించిన పనులలో కొన్ని పనులకు మాత్రమే నిధులు వెచ్చి స్తున్నారని మిగిలిన పనులను పెండింగ్లో ఉంచుతున్నారని ఆ విధంగా కాకుండా ప్రతిపాద నలన్నింటికీ నిధులను కేటాయించాలని ఆదేశిం చారు. ఈ సందర్భంగా 2025 -26 ఆర్థిక సంవత్సరానికి చమురు సంస్థలకు సి ఎస్ ఆర్ నిధుల లక్ష్యాల ను నిర్దేశించారు. సి ఎస్ ఆర్ సమావేశాలకు బాధ్యత గల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు సిఎస్ఆర్ నిధుల కింద 50% ఆరోగ్యం పోషకా హారం మిగిలిన 50% అభివృద్ధి పనులకు కేటా యించాలన్నారు. ప్రోత్సాహం నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని ప్రజా ప్రతినిధులు చమురు సంస్థల ప్రతినిధులకు సూచించారు. కొత్తపేట రాజోలు మండపేట ముమ్మిడివరం నియోజక వర్గాలలో ప్రతిపాదిత పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సకాలంలో నిధులు అందించాలన్నా రు. త్రాగునీరు ,సాగునీరు కొరకు ఎత్తిపోతలు, దయాలసిస్ సెంటర్, ఓఎన్జిసి హెవీ వెహికల్స్ వెళ్లే రహదారులు నిర్మాణాలలో పూర్తిగా సహకారం అందించాలని ప్రజా ప్రతినిధులు కోరారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద సంస్థలు హితోదికంగా నిధులు కేటాయించి ఈ ప్రాంత ప్రజానీకం జీవన ప్రమాణాలు మెరుగుపరచా లన్నారు ఈ కార్యక్రమంలో అంచనాల కమిటీ చైర్మన్ మండపేట శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు, ప్రభుత్వ విప్, ముమ్మి డివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు, రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్, ఓఎన్జిసి గెయిల్ ప్రతినిధులు రాజు రాంజీ, సునీల్ కుమార్, శాస్త్రి రామారావు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కిషోరీ వికాసం-2 ముగింపు కార్యక్రమాలు

**లింగ వివక్ష, బాలల హక్కులు,పొక్సో చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి**

**ఐసిడిఎస్ సూపర్వైజర్ పి సునీత**

**రాయవరం,జూన్ 11,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, ప్రజాప్రతినిధులు,అధికారుల సమక్షంలో మే 2 నుండి జూన్ 10 వరకు, ప్రతీ మంగళవారం, శుక్రవారాలలో కిషోరి వికాసం శిక్షణా తరగతులు దిగ్విజయంగా పూర్తి చేసామని తెలుపుతూ, మండలంలోని పలు గ్రామాల అంగన్వాడీ కేంద్రాలలో కిషోర్ వికాసం ముగింపు కార్యక్రమాలను ఐసిడిఎస్ సూపర్వైజర్ పి. సునీత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,



ముగింపు కార్యక్రమాల్లో భాగంగా రాయవరం మండలం,వెదురుపాక గ్రామంలో, కిషోరి బాలికలు,తల్లులకు అవగహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా సంఘాల అధ్యక్షురాలు ఎం శ్రీదేవి పాల్గొని ,చదువుతోనే విజ్ఞానం సాధ్యమని, కిశోర బాలికలు సమాజంలో జరిగే అన్ని అంశాలపై అవగాహనకలిగి ఉండాలని సూచించారు. అనంతరం ఎం ఎల్ హెచ్ పి రాజు మాట్లాడుతూ కౌమార దశలో తీసుకునే నిర్ణయాలతో భవిష్యత్తు, భావితరం ఉజ్వలంగా ఉంటుందని, వీటన్నింటిపై అవగాహన కలిగి ఉండాలంటే మంచి చదువు అవసరమని, తద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని నేర్పించారు. కౌమార దశలో కలిగే మార్పులు, రక్తహీనత, మంచి ఆహారం గూర్చి ఎ ఎన్ ఎం మణి కుమారి వివరించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత ఆఖరి పలుకులను తెలియజేస్తూ, లింగ వివక్ష, బాలల హక్కులు, పొక్సో చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని హెచ్చరించారు, క్రమం తప్పకుండా ప్రతీ వారం హాజరైన బాలికల్ని, శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మహిళా పోలీసులు, శిక్షణ తీసుకునే కిషోరి బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి సంఘాల రుణాల చెల్లింపులో చేతివాటం

## 32.40 లక్షల రూపాయలకు టోకరా ,బిసి సెంటర్ నిర్వాహకుడి నిర్వాకం
## పాస్ బుక్ లో ఎంట్రీ, స్టేట్మెంట్ లో నో ఎంట్రీ
## న్యాయం చేయాలని మహిళా సంఘాల నిరసన

**రాయవరం,జూన్ 11,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం మాచవరం గ్రామంలో ప్రభుత్వ రంగ బ్యాంకు నుంచి రుణాలు తీసుకున్న 26 మహిళా సంఘాలకు చెందిన మహిళలు జమ చేస్తున్న డబ్బును కొన్ని నెలలుగా స్వాహా చేస్తూ మోసగిస్తున్న వ్యక్తి పై రాయవరం పోలీస్ స్టేషన్ లో డ్వాక్రా సంఘాల మహిళలతో కలిసి ఫిర్యాదు చేసినట్లు మహిళా సంఘ అధ్యక్షురాలు ఎం. శ్రీదేవి తెలిపారు, వారు తెలిపిన వివరాల ప్రకారం రాయవరం మండలం సోమేశ్వరం గ్రామానికి చెందిన 26 స్వయం సహాయక సంఘాలు రికవరీ సొమ్ము ను రుణం,పొదుపు ఖాతాలలో ప్రతినెల క్రమం తప్పకుండా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాలతో, బ్యాంకుకు సంబంధించిన మాచవరం గ్రామంలో పాత సినిమా హాల్ దగ్గరలో తేలు లక్ష్మీ గణేష్ అను వ్యక్తి కరస్పాండెంట్ గా నడపబడుతున్న బిసి పాయింట్ కు జమ చేయడం జరుగుతుంది, అలా జమ చేయబడిన సొమ్ము పాస్ బుక్ లలో నమోదు చేయబడడంతో అంతా సక్రమంగానే జరుగుతుందని భావించి, ప్రతి నెల అదే పద్ధతిని కొనసాగించారు, సొమ్ము



కట్టేందుకు మహిళా సంఘాల వారు బ్యాంకుకు వెళ్లినా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు వారిని బీసీ సెంటర్ కరస్పాండెంట్ వద్దకు వెళ్లి అక్కడే డబ్బు జమ చేయాలని సూచించేవారు. కాగా రుణము తీసుకుని క్రమం తప్పకుండా తిరిగి చెల్లిస్తూ వస్తున్న సోమేశ్వరం గ్రామానికి చెందిన మహిళ శక్తి సంఘం వారు తమ రుణం ఎంత ఉందో తెలుసుకుని, కొత్తగా రుణం తీసుకునేందుకు వివరాల కోసం మాచవరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు వెళ్లగా అక్కడ ఉద్యోగులు చెప్పిన సమాధానం విని వారు నిర్ఘాంత పోయారు, ఇంతకాలం వారు కట్టిన సొమ్ము బ్యాంక్ పాస్ బుక్ లో ఎంట్రీ చేయబడింది కానీ ఆ సొమ్ము స్టేట్మెంట్ లో లేదని తెలుసుకొని, మోసపోయామని గుర్తించి వెంటనే ఇతర గ్రూపుల వారికి తెలియపరచడంతో వారంతా యానిమేటర్ల ద్వారా స్టేట్మెంట్ తీసుకుని పరిశీలించగా 26 గ్రూపుల నుండి సుమారుగా 32.40 లక్షల రూపాయల డ్వాక్రా మహిళల సొమ్మును బిసి సెంటర్ నిర్వాహకుడు లక్ష్మీ గణేష్ పక్కదారి పట్టించినట్లు తెలిసిందని, డ్వాక్రా సంఘాలు తీసుకున్న రుణం ఒక నెల సొమ్ము జమ రాకపోయినా వెంటనే యానిమేటర్ ద్వారా సమాచారం అందించే బ్యాంకు వారు ఇన్ని నెలలు ఖాతాలో డబ్బులు జమ కాకపోయినా ఎందుకు సమాచారం అందించలేదని ప్రశ్నించారు, వెంటనే మహిళా సంఘాలను వెంటబెట్టుకుని బీసీ సెంటర్ కరస్పాండెంట్ తేలు లక్ష్మీ గణేష్ పై రాయవరం ఎస్సై కు ఫిర్యాదు చేసామని, పోలీస్ శాఖ వారు తగు విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని,బాధితులకు తిరిగి వారి ఖాతాలోనే సొమ్మును జమ చేసేలా చేయాలని శ్రీదేవి కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో డ్వాక్రా మహిళా స్వయం శక్తి సంఘాల మహిళలు, యానిమేటర్లు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ బలుసులమ్మ అమ్మవారి జాతర

**రాయవరం, జూన్ 11, విశ్వంవాయిస్ న్యూస్, రిపోర్టర్ :** జ్యేష్ఠమాసంలో వచ్చే పౌర్ణమి రోజున రాయవరం గ్రామదేవత కమ్మవారి కులదైవం శ్రీబలుసులమ్మ అమ్మవారి అమ్మవారి తీర్థం నిర్వహించడం ఆనవాయితీ. మండల కేంద్రమైన రాయవరంలో సోమవారం రాత్రి జాతర, మంగళవారం తీర్థం ఘనంగా నిర్వహించారు. సోమవారం రాత్రి జాతరను పురస్కరించుకుని అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అమ్మవారికి ప్రతిరూపాలైన గరగలను గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమాలు,తీన్మార్ డప్పులు తో, పలు కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి తీర్థం పురస్కరించుకుని గొప్ప బాణాసంచా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అమ్మవారికి పసుపు,కుంకుమ,చీరలు,నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ ఉండవిల్లి రాంబాబు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు, ప్రజా ప్రతినిధులు శ్రీబలుసులమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.



## అమలాపురం మున్సిపల్ కమిషనర్గా వడాలశెట్టి నిర్మల్ కుమార్..



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్గా నియమితులైనందుకు బాపట్ల నివాసి వడాలశెట్టి నిర్మల్ కుమార్కు అభినందనలు! ప్రస్తుతం ఏ డి సి ఎల్ (అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్) చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్గా పనిచేస్తున్న నిర్మల్ కుమార్ తన కొత్త పాత్రకు విస్తృత అనుభవాన్ని తెస్తున్నారు. తాడేపల్లి మరియు అతని స్వస్థలమైన బాపట్ల కమిషనర్గా పనిచేసిన నిర్మల్ కుమార్ నియామకం బాపట్ల ప్రజల్లో ఆనందోత్సాహాలను రేకెత్తించింది. ఆయన సాధించిన విజయం పట్ల వారు ప్రగాఢ ఆనందం మరియు గర్వాన్ని వ్యక్తం చేస్తున్నారు, ఆయన కొత్త పదవిలో విజయం కొనసాగాలని కోరుకుంటున్నారు.

## వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి తన వైఖరిని మార్చుకుని మహిళలకు క్షమాపణ చెప్పాలి




**కొత్తపేట జూన్10. విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో మహిళలను కించపరుస్తూ వాఖ్యలు చేసిన వైసిపి నేతలు, సాక్షి మీడియా,కొందరు మీడియా ప్రతినిధులుపై చర్యలు తీసుకోవాలని, వారిని సమర్థిస్తున్న వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి తన వైఖరిని మార్చుకుని మహిళలకు క్షమాపణ చెప్పాలని కోరుతూ మహిళా సంఘాలు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది.కొత్తపేట పంచాయతీ నుండి పోలీస్ స్టేషన్ రోడ్డు, మెయిన్ రోడ్డు గుండా బస్టాండ్ సెంటర్లో గల రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని వినతిపత్రం సమర్పించారు.మహిళలను కించపరిచే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట సర్పంచ్ బూసి జయలక్ష్మి, మాజీ సర్పంచ్ సరెళ్ళ సరిత, ఉప్పలపాటి పావని స్థానిక మహిళా సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## పాడ్యమి వరకు గోపాల స్వామి వారి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవములు

**అన్నదాన పథకమునకు విరాళాలు**



**కొత్తపేట ఆత్రేయపురం జూన్ 10.విశ్వం వాయిస్ న్యూస్.** జగన్మోహినీ కేశవ స్వామి వారి దేవస్థానం క్షేత్ర పాలకులైన శ్రీ గోపాల స్వామి వారి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవములు ది.12.6.2025 పాడ్యమి వరకు జరుగును. ది.11.06.2025 ఉ.7.30 గం.లకు పూర్ణాహుతి అనంతరం చక్రస్నానం, ది.12.06.2025 సా.7.00 గం.లకు శ్రీ పుష్పోత్సవం మొదలగు కార్యక్రమములు జరుగును.కావున భక్తులు, దాతలు, గ్రామస్తులు శ్రీ స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవాలలో పాల్గొని, తిలకించి శ్రీ స్వామీ వారి ఆశీస్సులు పొందవలసినదిగా కోరడమైనది. హైదరాబాద్ వాస్తవ్యులు కొడుకుల నరసింహారావు శర్మ శశిరేఖ దంపతులు స్వామి వారి అన్నదాన పథకమునకు రూ.5,116/- లు విరాళంగా ఆన్ లైన్ ద్వారా సమర్పించియున్నారు. దాతలకు శ్రీ స్వామి వారి చిత్రపటం, ప్రసాదం, అన్నదానం రశీదు,బాండ్ కొరియర్ ద్వారా పంపడమైనది అని ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలియజేశారు.

## కలెక్టరేట్ సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం చర్చించిన కొత్తపేట ఎమ్మెల్యే



**కొత్తపేట జూన్ 10. విశ్వం వాయిస్ న్యూస్.** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధ్యక్షతన ఓఎన్జీసీ సంస్థ ప్రతినిధులతో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో సహచర ఎమ్మెల్యేలతో కలిసి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. పలు అంశాలపై జరిగిన ఈ సమావేశంలో సిఎస్ఆర్ నిధులు, కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధి గురించి ఎమ్మెల్యే చర్చించారు.





## అవినీతితో కళ్లు మూసుకుపోయిన వైసీపీ నాయకులకు వానపల్లి గ్రామంలో అభివృద్ధి ఏం కనపడుతుంది



**కొత్తపేట జూన్ 10. విశ్వం వాయిస్ న్యూస్.** మద్యంలో దోచుకుని బంగారం దాచుకున్న వైసీపీ పార్టీ అభివృద్ధే వానపల్లి గ్రామస్థులకు బంగారంతో సమానం వైసీపీ గెలిచిన ఏడాదిలో ఏ పథకాలు ఇవ్వలేదు రెండో ఏడాది నుండి ప్రారంభించారు కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే పథకాలు అమలు అవినీతితో కళ్లు మూసుకు పోయిన వైసీపీ నాయకులకు వానపల్లి గ్రామంలో అభివృద్ధి ఏం కనపడుతుంది. మద్యంలో దోచుకుని బంగారం రూపంలో దాచుకున్న వైసీపీ గ్రామస్తులకు అభివృద్ధిలో భాగంగా వారి వీధిలో వేసిన సిమెంట్ రోడ్లు బంగారంతో సమానం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన వైసీపీ వచ్చిన ఏడాదిలోనే 25 వేల కోట్ల రూపాయల అప్పు తీర్చిన కూటమి ప్రభుత్వం పెంచుకుంటూ కాదు ఒకేసారి వెయ్యి పెంచి 4 వేల రూపాయలు పెన్షన్ ఇస్తుంది కూటమి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదికే 82 పథకాలను పునరుద్ధరణ చేసింది ఉచిత గ్యాస్ సిలిండర్ లు ఇస్తుంది రైతులకు వైసీపీ పెట్టిన బకాయిలను కూటమి ప్రభుత్వం తీర్చింది ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో బకాయిలు చెల్లింపు కూటమి సర్కార్ విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్ చేస్తుంది కూటమి ప్రభుత్వం అయిదేళ్లలో ఒక్క డీఎస్సీ తీసిన పాపాన పోలేదు వైసీపీ వచ్చిన ఏడాదిలోనే డీఎస్సీ ఇచ్చింది కూటమి పరిశ్రమల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కృషి వైసీపీ పాలనలో ఉన్న పరిశ్రమలు తరలిపోయాయి ఒక్కరికి కాదు ఎంత మంది పిల్లలు వున్నా వారికి 15 వేల చొప్పున ఈ నెల 12 నుండి 14 తారీఖు లోగా తల్లికి వందనం 20 వ తారీఖున అన్నదాత పథకం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో చేసిన అభివృద్ధి పనులు కోకొల్లలు ఇది ఒక కార్య ఆవేదన.

## రావులపాలెం రేపు కళ వెంకట్రావు విగ్రహం వద్ద భారీ కూటమి విజయోత్సవ ర్యాలీ



**కొత్తపేట, జూన్ 10. విశ్వం వాయిస్ న్యూస్.** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రేపు రావులపాలెం భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి న ఏడాది కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల మన్ననలు పొందిందనీ చెప్పారు. ఏడాది పాలనలో సాధించిన విజయాలు వివరించేందుకు రావులపాలెం కల వెంకట్రావు విగ్రహం వద్ద భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించి ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు బండారు శ్రీనివాస్ చెప్పారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తో పాటు కూటమి నాయకులు పాల్గొంటున్నట్లు ఆయన వివరించారు.ఈ విజయోత్సవ ర్యాలీకి కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బండారు శ్రీనివాస్ కోరారు.

## అమరావతి మహిళలపై అసభ్యంగా మాట్లాడిన సాక్షి టీవీ ఛానల్ యాజమాన్యం తక్షణమే మహిళలకు క్షమాపణ చెప్పాలి







**పి గన్నవరం విశ్వం వాయిస్ న్యూస్:** అమరావతి మహిళలు ను కించపరిచేలా వాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించి,సాక్షి మీడియా ను బ్యాన్ చేయాలని డిమాండ్ చేస్తూ పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ. ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి నాయకులు. మహిళలు ఆందోళన నిర్వహించారు....స్థానిక త్రీ రోడ్డు జంక్షన్ నుండి పోలీస్ స్టేషన్ వరకు టిడిపి,జనసేన, బిజెపి పార్టీల నాయకులు, మహిళలు.కార్యకర్తలు. ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ మహిళ సారధ్యంలో నడుస్తున్న సాక్షి మీడియా మహిళలు పట్ల అవమానకరంగా వ్యవహరించడంపై మహిళలు మండి పడ్డారు..తక్షణం సాక్షి మీడియా ను బ్యాన్ చేయాలని, అవమానకరంగా మాట్లాడిన వారిని,ప్రసారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని. సాక్షి టీవీ ఛానల్ పేపర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో నామాన రాంబాబు డొక్కా నాధుబాబు. నగరం మార్కెట్ ఏఎంసీ చైర్మన్ పెనుమాల లక్ష్మి. పి గన్నవరం మండల పరిషత్ అధ్యక్షురాలు గనిశెట్టి నాగలక్ష్మి శ్రీనివాస్. పి గన్నవరం సర్పంచ్ బండారు నాగమణి. మండల పరిషత్ మాజీ అక్షరాలు అంబటి భూలక్ష్మి. పి గన్నవరం మండల జనసేన అధ్యక్షులు సాధన శ్రీ వెంకట సత్యనారాయణ. తాటికాయల శ్రీనివాస్. వీర మహిళ అడ్డగల సిరి జ్యోతి. షేక్ దొరబాబు. కోట రాజేంద్రప్రసాద్. అన్నా బత్తుల అనుబాబు. నేరేడుమిల్లి రఘు. తాటికాయల వెంకటేష్. ఎడ్ల ఏసు భాస్కరరావు. నాలుగు మండలాల ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఏడాది అభివృద్ధి ఇదే

**– సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ**



శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం, రౌతులపూడి నాలుగు మండలాల ఎన్.డి.ఏ. పార్టీల ముఖ్య నాయకులతో ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ఏడాది సమీక్షా సమావేశాన్ని ఎమ్మెల్యే సత్యప్రభ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సంవత్సర కాలంలో ఎన్.డి.ఏ. ప్రభుత్వ సుపరిపాలన హయాంలో నియోజకవర్గంలోని ప్రజలకు జ(ఒ)రిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు గురించి, అలాగే రాబోయే కాలంలో చేయబోయే అభివృద్ధి పనులపై ఈ సమావేశంలో సామూహికంగా చర్చించారు. అనంతరం సభికులైన ఎన్.డి.ఏ. నేతలను ఎమ్మెల్యే సత్యప్రభ ప్రసంగించారు. నియోజకవర్గంలో ఎన్నికల బూత్ కన్వీనర్లు, బూత్ కో కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జిలు, కో యూనిట్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇంచార్జిలు, కో క్లస్టర్ ఇంచార్జీల నియామకంలో రాష్ట్రంలో మొదటి ర్యాంకును సాధించా మన్నారు. కుటుంబ సాధికార సారధుల నియామకంలో కూడా రాష్ట్ర స్థాయిలో ఆరో స్థానంలో మన నియోజకవర్గం నిలిచింది అన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా రూ. 10 కోట్లతో కాంక్రీటు సిమెంట్ రోడ్లను అభివృద్ధి చేశామన్నారు. రూ. 4 కోట్లతో గిరిజన గ్రామాలలోని రోడ్ల అభివృద్ధి, ఏలూరు, టి.రాయవరం, ఉత్తరకంచి గ్రామాల్లో వాటర్ ట్యాంక్ ల నిర్మాణం, ఏలేశ్వరంలో డిగ్రీ కళాశాల భవన నిర్మాణం పూర్తి చేసామని చెప్పారు. 40 సంవత్సరాల నుండి తారు రోడ్డు వేయని టి.రాయవరం గ్రామానికి తారు రోడ్డు నిర్మాణ పనిని, 20 ఏళ్ళుగా తారు రోడ్డు వేయని ఉత్తరకంచి – పెద్దిపాలెం తారు రోడ్డు నిర్మాణ పనిని మంజూరు చేయించామన్నారు. శంఖవరం – వేళంగి వరకు సుమారు రూ. 10 కోట్లతో తారు రోడ్డును నిర్మించామని తెలిపారు. 54 గిరిజన గ్రామాల్లో సుమారుగా 311 మంది కొండ రెడ్లకు హౌసింగ్ సర్వే చేసాం. నియోజకవర్గం వ్యాప్తంగా 3,400 ఇళ్లకు డిమాండ్ సర్వే పూర్తి చేయించాం. ప్రత్తిపాడు, రౌతులపూడి గ్రామాల్లోని సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహాలకు రూ. 50 లక్షలతో మరమ్మత్తులు చేయించాం. ప్రత్తిపాడు మండలంలో రూ. 50 లక్షలతో సాగునీటి పారుదల పనులు చేయించాం. కత్తిపూడి నుండి శంఖవరం, బంగారయ్యపేట, రౌతులపూడి, సంతపైడిపాల గ్రామాల మీదుగా రాఘవపట్నం వరకూ రూ. 50 లక్షలతో తారు రోడ్ల మరమ్మత్తులు చేయించాం. నియోజకవర్గంలో సుమారు 70 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేయించాం. నియోజకవర్గం వ్యాప్తంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 748 యూనిట్లకు రూ. 1235.64 లక్షల రుణాలను మంజూరు చేయించాం. నియోజకవర్గం మొత్తం మీద 350 గోశాలలు మంజూరు చేసామని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఏడాది ఎన్.డి.ఏ. ప్రభుత్వ ప్రగతిని వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి, ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త, మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి), భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త సింగిలిదేవి సత్తిరాజు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్, ఏలేశ్వరం నగర పంచాయతీ కౌన్సిలర్ అలమండ చలమయ్య, శంఖవరం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు బద్ది రామారావు, రాష్ట్ర టిన్.టి.యు.సి. ఉపాధ్యక్షుడు వెన్నా ఈశ్వరుడు (శివ), రాష్ట్ర టి.ఎన్.ఎస్.ఎఫ్. కార్యనిర్వాహక కార్యదర్శి బద్ది రామకృష్ణ, నెల్లిపూడి తెలుగు దేశం పార్టీ 8 వ క్లస్టర్ ఇంఛార్జి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బద్ది వెంకటరమణ, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి వెంకట సుభాష్, భారతీయ జనతా పార్టీ నేత గంటా బాలుదొర, సిబిఎన్ ఆర్మీ ఇంఛార్జి యాళ్ళ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**తాళ్లరేవు,విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండల కేంద్రంలో సిపిఎం మరియు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు టేకుమూడి ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధి హామీ వేతనదారుల బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఉపాధి హామీ వేతనదారులకు కలిసి పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ నిధుల గురించి చర్చించారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూఉపాధి హామీ వేతనదారులకు జిల్లా వ్యాప్తంగా రెండు నెలల నుండి బకాయి వేతనా లు సుమారు 72 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేసి చట్ట ప్రకారం ఉపాధి కూలీలను ఆదుకోవాలని ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష



కార్యదర్శులు టేకుమూడి ఈశ్వరరావు, శ్రీనివాసులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## 893 వరోజు అభాగ్యులకు అన్నదానం







**తాళ్ళరేవు, కాకినాడ జిల్లా, విశ్వం వాయిస్ న్యూస్ డెస్క్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం లో తాళ్లరేవు లయన్స్ క్లబ్ ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా అన్నదానం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం నాటికి అన్నదానం కార్యక్రమం ప్రారంభించి 893 రోజులు అవుతుందని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ బిళ్ళకుర్తి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దాతలు మరియు క్లబ్ సభ్యుల సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం తాళ్లరేవు మండల పరిధిలోని పలు గ్రామాల్లో అన్నదానం కార్యక్రమం నిర్వహించి పలువురికి భోజనం మరియు పండ్ల రసాలు అందజేశారు. గత కొద్ది సంవత్సరాలుగా అత్యంత ప్రతిష్టాత్మకంగా సేవలందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులను మండలంలోని ప్రముఖులు అభినందించారు. లయన్స్ క్లబ్ సభ్యు లు దాతలు పాల్గొన్నారు.

## ఘనంగా బాబా వారి 78వ వార్షికోత్సవ వేడుకలు

**ఏలేశ్వరం:** స్థానిక సాయి బాబా మెట్టపై వేంచేసి ఉన్న శిరిడి సాయినాధుని 78వ వార్షికో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం తెల్లవారుజామున 4 గంటల నుండి బాబా వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు ఆలయ ప్రధాన అర్చకులు ఐలూరు బాబ్జి శర్మ,ఐలూరు సాయి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి శర్మ మాట్లాడుతూ 10-6-1948వ సంవత్సరంలో మెట్టపై బాబా వారి ఆలయ నిర్మాణం అందులో షిరిడి సాయినాధుని నల్లరాతి ఏక శిలా విగ్రహం ప్రతిష్ట చేయడం జరిగిందన్నారు. షిరిడీలో కంటే ముందుగా మన ఏలేశ్వరం మెట్టపై ఆలయ నిర్మాణం జరిగిందన్నారు. ఎటువంటి రవాణా సౌకర్యం లేని పరిస్థితులు ఈ ఆలయం నిర్మాణం జరిగిందన్నారు. ఇక్కడ సాయిబాబా వారి ఆలయంలో కోరిన కోరికలు తీర్చే కల్పతరువుగా బాబా వారు కొనడం విశేషమని వారు తెలిపారు.

## భవిష్యత్తు సేంద్రియ వ్యవసాయాన్నిదే

**భూసారాన్ని పరిరక్షించండి.**
**కోతుల నిర్మూలనకు ప్రభుత్వం చర్యలు.**





**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రైతులు వ్యవసాయంలో క్రిమిసంహారక విధానానికి స్వస్తి పలికి, సేంద్రియ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని భవిష్యత్తులో సేంద్రియ వ్యవసాయానికి మంచి డిమాండ్ ఉంటుందని పందిరిమామిడి ఉద్యాన పరిశోధన స్థానం అధికారి డాక్టర్ పిసి వెంగయ్య తెలిపారు. మంగళవారం గోకవరం మండలం వీర్లంకపల్లి రామకృష్ణ గార్డెన్స్ లో ఆదర్శరైతు కొరిపల్లి అప్పలస్వామి ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయ విద్యార్థుల అనుభవ కార్యక్రమం రైతులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ వెంగయ్య మాట్లాడుతూ రైతులు ఆధునిక సాంకేతిక వ్యవసాయాన్ని అందిపుచ్చుకొని, సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారిస్తే దిగుబడి తక్కువగా ఉన్న, వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిరాకీ ఉందని దీంతో అధికలాభాలు పొందొచ్చు అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ, సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా వ్యవసాయానికి కోతుల వల్ల అనేక ఇబ్బందులు వస్తున్నాయని, ఈ సమస్యను అధికమించడానికి ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. సేంద్రియ వ్యవసాయం వల్ల భూమి సారవంతమవుతుందని, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి ప్రభుత్వం సాంకేతిక పద్ధతులను అవలంబిస్తుందన్నారు. డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థులు నాలుగేళ్లపాటు తమ చదువును పూర్తి చేసుకుని, గత మూడుమాసాల నుండి క్షేత్రస్థాయితో రైతులతో మమేకమై రైతుల అనుభవాలు, వ్యవసాయంలో సాధక బాధకాలను అనుభవపూర్వకంగా తెలుసుకున్నారని, ఈ సందర్భంగా విద్యార్థులను,రైతులను అభినందించారు. వ్యవసాయంలో రైతులు అంతర్ పంటల వైపు దృష్టి సారిస్తే అధిక లాభాలు పొందచ్చు అన్నారు. వరి, మామిడి, జీడి మామిడి పంటల్లో రైతులే ఎదుర్కొంటు సమస్యలకు, శాస్త్రవేత్తలు పరిష్కార మార్గాలు తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ జయ ఫణి కుమార్, డాక్టర్ ఎం విశ్వనాథ్, రైతులు కొరిపల్లి నాగేశ్వరరావు, పెంటపల్లి గంగబాబు, పిల్ల చంటిబాబు, గొర్రెల శ్రీను, గొర్రెల రాము, బొడ్డు వెంకటేశ్వర్లు, దాసరి నాగేశ్వరరావు, చక్రవర్తి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతుల శ్రీనుకు పుత్ర వినియోగం

ఏలేశ్వరం: సహకార వ్యవసాయ పరపతి సంఘం సీఈవో జ్యోతుల నాగ సత్య శ్రీనివాస్ కుమారుడు తేజ (28) గుండెపోటుతో ఇటీవలే మృతి చెందారు. తేజ హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నాడు. ఇటీవల సెలవులకు వచ్చి శుక్రవారం అస్వస్థత కు గురి కావడంతో కుటుంబ సభ్యులు విశాఖపట్నం తరలించారు. గుండెపోటు రావడంతో మృతి చెందాడు. తేజ మృతదేహానికి ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ, ఎంపీపీ గొల్లపల్లి నరసింమూర్తి (బుజ్జి), చైర్ పర్సన్ అలమండ సత్యవతి, వైసిపి నాయకులు, సహకార సంఘం జిల్లా మేనేజర్ రామరాజు, సిబ్బంది నివాళులర్పించారు.

## ఏలేశ్వరంలో మలేరియా మాస ఉత్సవాలు

**ఏలేశ్వరం:** మలేరియా మాస ఉత్సవాల సందర్భంగా జే అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యురాలు ఎస్ శ్రీలక్ష్మి ఆదేశాలతొ సిహెచ్ఓ పి మాణిక్య కుమారి, హెచ్ వి కే దైవ కృప ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించినాడే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చు అన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిలువలు లేకుండా ఎప్పటికప్పుడు వాటిని తొలగించాలని వారు కోరారు. తద్వారా మలేరియా వ్యాధి వ్యాప్తి చెందడానికి కారకమైన దోమలు అభివృద్ధి కాకుండా నిరోధించవచ్చు అన్నారు. ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవ సందర్భంగా మలేరియా అంతం మనతోనే అనే నినాదాన్ని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు తదితర వైద్య సిబ్బంది ఉన్నారు.

